ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
మంగళవారం 26 నవంబరు 2024



జిల్లాలో నేడు

2కే రన్

తాండూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) :స్వీప్‌లో భాగంగా మంగళవారం ఉదయం 6.30 గంటలకు తాండూరులో 2కె రన్ నిర్వహిస్తున్నారు. ఇందిరాచౌక్ నుంచి చించోళి రోడ్డులోని సెయింట్ మార్క్స్ హైస్కూల్ వరకు 2కె రన్‌ను చేపట్టనున్నట్లు మెప్మా అధికారి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మున్సిపల్ కార్యాలయంలో రంగోలి, మెహిందీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళాసంఘాలు,ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలన్నారు.

రామలింగేశ్వరుడికి ఫలరసాభిషేకం



కీసరగుట్టలో శివలింగాలకు అభిషేకాలు చేస్తున్న భక్తులు

కీసర, నవంబరు25(ఆంధ్రజ్యోతి): కీసరగుట్టలోని రామలింగేశ్వర స్వామికి సోమవారం ఫలరసాభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారికి తెల్లవారుజామున నిత్య సేవల్లో భాగంగా శ్రీ మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో భాగంగా వివిధ ఫలాలరసాలు, పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కాగా కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వామ భాగంలో కార్తీక దీపాలు, శివలింగాలకు అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.



పూజలో యాదాద్రి కలెక్టర్ హనుమంత్‌రావు

క్షేత్రంపై సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదాద్రి కలెక్టర్ హనుమంత్‌రావు శ్రీ రామలింగేశ్వరుని దర్శించుకున్నారు. పండితులు కలెక్టర్ దంపతులకు ఆశీర్వచనలు, తీర్థ ప్రసాదములు అందజేశారు.

అనంత పద్మనాభుడికి చక్రస్నానం

వైభవంగా అనంతగిరి గిరి ప్రదక్షిణ

తరలి వచ్చిన వేలాది మంది భక్తులు.. ముగిసిన పెద్దజాతర



ఆలయ పుష్కరిణిలో స్వామి వారికి చక్రతీర్థం చేయిస్తున్న అర్చకులు

వికారాబాద్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాస అనంతగిరి పెద్ద జాతర చక్రతీర్థంతో ముగిశాయి. 15 రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఉత్సవాలు సోమవారం ముగిశాయి. చివరిరోజు స్వామి వారిని ఆలయ పుష్కరిణిలో చక్రస్నానం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. ఇదిలా ఉంటే అనంత పద్మనాభ స్వామి వారి జాతర సందర్భంగా భక్తులు సమర్పించబడిన చిన్న కోడెలను వేలం వేశారు. ఆరుజతల కోడెల ద్వారా రూ.69,700 ఆదాయం ఆలయానికి సమకూరింది. అంతే కాకుండా హిందూ జనశక్తి, మాణిక్ ప్రభు సంస్థాన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతగిరి గిరి ప్రదక్షిణకు విశేష స్పందన లభించింది. వేలాదిగా భక్తులు తరలి రాగా మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహారాజ్, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు, హిందూ జనశక్తి నాయకులతో ఈయాత్ర ఉదయం సమయం 5 గంటలకు రాజీవ్ నగర్‌లోని భవానీమాత ఆలయం నుంచి ప్రారంభమై కేరెళ్లి సత్యసాయి కేంద్రం వరకు నిర్వహించారు. అక్కడి నుంచి బుగ్గ ఆలయానికి పాద యాత్రగా చేరుకుని సామూహిక భజనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి అక్కడి నుంచి బండబావి హనుమాన్ ఆలయం మీదుగా అనంతపద్మనాభ స్వామి ఆలయంకు యాత్ర చేరుకుని ముగించారు. గోధుమగూడ, కేరెళ్లి, వికారాబాద్ పట్టణ వాసులు భక్తులకు అల్పాహారం అందించారు. ఈ ప్రదక్షిణలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, మాధవరెడ్డి, వడ్ల నందు, కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొన్నారు.



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అధ్వానంగా ఉంటుంది. విద్యార్థులకు ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారునే వడ్డిస్తున్నారు. బడులకు సరఫరా అవుతున్న పురుగులు పట్టిన బియ్యాన్నే విద్యార్థులకు వండిపెడుతున్నారు. నాసిరక భోజనం తినలేక పిల్లలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. కిచెన్ షెడ్లు లేక ఆరుబయటే దుమ్మూధూళి మధ్య నిర్వాహకులు వంటావార్పు చేస్తున్నారు. సమయానికి బిల్లులు రాక ఏజెన్సీలు పాడైన కూరగాయలను తెచ్చి కూరలు వండుతున్నారు. డైనింగ్ హాల్స్ లేకపోవడంతో విద్యార్థులు తరగతి గదుల్లో, వరండాలు, చెట్ల కింద మట్టిలో కూర్చుని భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సోమవారం మధ్యాహ్న భోజన తీరుపై పలు పాఠశాలలను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేయగా విద్యార్థుల అవస్థలు వెలుగులోకి వచ్చాయి.

ఆంధ్రజ్యోతి విజిట్



కేశంపేట : పురుగు పట్టిన బియ్యాన్ని శుభ్రం చేస్తున్న ఆయా

రంగారెడ్డి జిల్లా

మండలాలు	27
ప్రాథమిక పాఠశాలలు	882
ప్రాథమికోన్నత పాఠశాలు	179
ఉన్నత పాఠశాలలు	248
మొత్తం పాఠశాలలు	1,309

అధ్వాన భోజనం!

- పురుగులు పట్టిన బియ్యంతో వంట
- విద్యార్థులకు నీళ్ల చారు, ఉడికీ ఉడకని అన్నం
- అపరిశుభ్ర వాతావరణంలో భోజనం వడ్డింపు
- కిచెన్ షెడ్లు లేక ఆరు బయటే వంటావార్పు
- నాణ్యతలేని కూరగాయలతో కూరలు
- కొందుర్గు స్కూల్‌లోని ట్యాంకులో సీసా ముక్కలు
- 8 నెలలుగా నిర్వాహకులకు అందని బిల్లులు



కేసర ఉన్నత పాఠశాలలో ఆరు బయటే వంట చేస్తున్న నిర్వాహకులు

సర్కారు బడుల్లో నాసిరకంగా మధ్యాహ్న భోజనం

రంగారెడ్డి అర్బన్, నవంబరు 25 : (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల మండలం ఊరెళ్ల జెడ్పీహెచ్‌ఎస్‌కు రెండు నెలలుగా పురుగులు పట్టిన బియ్యం సరఫరా అవుతున్నాయని వంట నిర్వాహకులు చెబుతున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో సున్నపు ముద్దల వలే అన్నం, దానితో పాటు ఒక కూర, లేదా పప్పు మాత్రమే అందిస్తున్నారు. కేశంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యంలో రాళ్లు దర్శనమిస్తున్నాయి.



చేవెళ్ల : నాసిరకంగా అన్నం, కూర

ఆరు బయటే భోజనాలు

చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో 115 మంది విద్యార్థులు ఉండగా సోమవారం 108 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారు. అన్నం మెత్తగా ఉడకడంతో టమాట చారు నీళ్లగా ఉండటంతో కొంతమంది విద్యార్థులు భోజనం చేయలేదు. ఆమనగల్లు జెడ్పీహెచ్‌ఎస్‌లో 80మంది విద్యార్థులకు సోమవారం 68మంది హాజరయ్యారు. పై రెండు స్కూళ్లల్లో డైనింగ్‌హాల్ లేకపోవడంతో చెట్ల కింద, వరండాల్లో కూర్చుని భోజనం చేశారు.

వాటర్ ట్యాంకులో సీసా ముక్కలు

కొందుర్గు బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలోని వాటర్ ట్యాంకులో సీసా ముక్కలు,

మిగతా 7వ పేజీలో...

భోజనం సరిపడా వడ్డించడం లేదు..

ధారూరు మండలం స్టేషన్ ధారూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుంచి ఏడు తరగతుల్లో 85 మంది విద్యార్థులు ఉండగా, సోమవారం 72 మంది హాజరయ్యారు. వీరికి మధ్యాహ్న భోజనంలో అన్నం, సాంబారు, కోడిగుడ్డు వడ్డించారు. కాగా 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు 100 గ్రాముల బియ్యం, 10గ్రాముల కంది పప్పు వంతున వడ్డించాలి. దీంతో ఐదో తరగతి వరకు విద్యార్థులకు అన్నం, సాంబారు సరిపోవడం లేదు. పెట్టినంతనే తిని చేతులు కడుక్కుంటున్నారు. కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ.5 చెల్లిస్తుండటంతో దానిని విద్యార్థులకు అందించలేకపోతున్నారు.



అలీకి అనుమతి పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్ జయరాం

నోటీసులపై స్పందించిన సినీ నటుడు అలీ

వ్యవసాయేతర భూమిగా అనుమతి

నవాబుపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నవాబుపేట మండలంలోని ఏక్‌మామిడి గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో సినీనటుడు అలీకి చెందిన సర్వే నెంబర్ 340, 341, 344, 345లలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పంచాయతీ కార్యదర్శి నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈమేరకు సోమవారం నవాబుపేటకు వచ్చిన అలీ మీడియాతో మాట్లాడారు. అట్టి సర్వేనెంబర్లలో గల భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు గతంలో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో సోమవారం అలీకి తహసీల్దార్ జయరాం అనుమతి పత్రాన్ని అందజేశారు.

'బొంకూరు'కు వెళ్లేదెలా?

కనీస రవాణా సౌకర్యం కరువు

సమస్యలకు నిలయం ఆ ఊరు. కనీస అవసరాలైన రోడ్లు, మురుగు కావలలు, మంచినీటి సమస్య, విద్యుత్ తదితర సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడు ఆ ఊరుకు వెళ్లాలంటే కాలి నడకే దిక్కు. వర్షాకాలం వస్తే కాగ్నా నది ఉప్పొంగడంతో కాలినడక కూడా నిలిచిపోతున్న దుస్థితి. స్థానిక ప్రజల మొర ఆలకించిన గత ప్రభుత్వం బ్రిడ్జీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అయినా నేటికీ పనులు ప్రారంభం కాని దుస్థితి.

- 'కాగ్నా' ఉప్పొంగితే రాకపోకలు బంద్
- అత్యవసరమైనా అంతేసంగతులు
- నిధులున్నా ప్రారంభం కాని వంతెన నిర్మాణం
- శిలాఫలకానికే పరిమితమైన పనులు



నదిలో నుంచి నడిచి వెళుతున్న గ్రామస్తులు

తాండూరు రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బిజ్వార్ పంచాయతీ అనుబంధ గ్రామమైన బొంకూర్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తయినా ఈ గ్రామం కనీస వసతులకు నోచుకోలేదంటే అతిశయోక్తి కాదు. రోడ్లు, మురుగు కావలలు, మంచినీటి సమస్య, విద్యుత్ తదితర సమస్యలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరికి మొరపెట్టుకున్నా కనీస స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామానికి రవాణా సౌకర్యం లేక బిజ్వార్ నుంచి కాలినడకన ప్రయాణించవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో అయితే కాగ్నా వాగులో నుంచి

మిగతా 8వ పేజీలో...



ఫిర్యాదులు స్వీకరిస్తున్న గౌతమ్

సమస్యలను పరిష్కరించాలి

» మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ ప్రతినిధి/వికారాబాద్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 67 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అలాగే వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతితో కలెక్టర్ ప్రతీక్ జైన్ 113 దరఖాస్తులను స్వీకరించారు.

డాటా ఎంట్రీని వేగవంతం చేయాలి

» కలెక్టర్ ప్రతీక్ జైన్



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్/పూడూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మునిసిపల్, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. డాటా ఎంట్రీ కోసం అదనంగా కలెక్టరేట్ నుంచి కంప్యూటర్లను పొందాలన్నారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌కు సూచించారు. ముందుగా వికారాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి డార్మెంటరీ, వంటగది, బోజన శాలలో విద్యార్థినీలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అలాగే డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం పూడూరు మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను, సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన వాటిని పరిశీలించారు. కార్యక్రమంలలో డీపీవో పూడూరు స్పెషల్ ఆఫీసర్ జయసుధ, ఎంపీడీవో పాండు, అధికారులు ఉన్నారు.



గవర్నర్‌ను కలిసిన స్పీకర్

వికారాబాద్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కూతురు వివాహానికి ఢిల్లీ వెళ్లిన ప్రసాద్‌కుమార్ గవర్నర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ విశేషాలను వివరించారు. అనంతగిరి, మూసీ జన్మస్థానం, అనంతపద్మనాభ స్వామి దేవాలయాన్ని సందర్శించాల్సిందిగా ఆహ్వానించారు.







ఇస్లామిక్ కాంగ్రిగేషన్ ఏర్పాట్లపై సమావేశం

శంకర్‌పల్లి : శంకర్‌పల్లిలో జనవరిలో జరిగే ఇస్లామిక్ కాంగ్రిగేషన్ ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. చేవెళ్ల ఆర్‌డీఓ చంద్రకళ, నార్సింగి ఏసీపీ రమణగౌడ్, ఆధ్వర్యంలో నిర్వాహకులతో సోమవారం సమావేశమయ్యారు. జంబోరి గ్రౌండ్‌లో జరుగనున్న సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు కోరారు. తహసీల్దార్ సురేందర్, కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకయ్యగౌడ్, సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

కొడంగల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సూచించారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల, ఉర్దూ మీడియం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడే మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషన్ బలరాంనాయక్ తదితరులు ఉన్నారు.

జైలు జీవితం తర్వాత పరివర్తన చెందాలి



ఖైదీలకు వడ్డించే ఆహారాన్ని పరిశీలిస్తున్న జడ్జి డీబీ శీతల్

పరిగి,నవంబరు 25(ఆంధ్రజ్యోతి): క్షణికావేశంతో చేసిన తప్పులతో జైలులో ఉంటున్న వారు పునరావృతం కాకుండా చూసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డీబీ శీతల్ అన్నారు. సోమవారం పరిగిలోని సబ్‌జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ముద్దాయిలతో మాట్లాడి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. జైలులో రోజువారి దినచర్య, వసతుల గురించి జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితం గడిపినవారు పరివర్తన చెందాలని సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని పేద ముద్దాయిలకు జిల్లా సంస్థ ద్వారా ఉచిత లాయర్‌ను పెట్టుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్లు రాము, వెంకటేశ్, శ్రీనివాస్, గౌస్ భాష, జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బీసీలు రాజ్యాధికారం సాధించాలి



బీసీల సమరభేరికి బయలుదేరిన నాయకులు

తాండూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బీసీలుగా రాజ్యాధికారం సాధించడం ఖాయమని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో నిర్వహించిన బీసీల సమరభేరి సభకు తాండూరు నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికార సాధనకు బీసీలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మధులత,శ్రీనివాస్ చారి, అనిత, మంజుల, నర్సమ్మ, నరేందర్, బసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులు ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధిలు, క్రీడాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని టీ పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని కోళ్లపడకల్‌లో ఆయన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. అంతే కాకుండా క్రీడల్లో రాణిస్తున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా అధికంగానే లభిస్తాయన్నారు. మహేశ్వరంలో మినీ స్టేడియం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, యాదయ్య, కృష్ణ, సత్యం, రాజశేఖర్, ప్రశాంత్, మల్లేష్, శ్రీకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి సన్నాహాలు

- మేడ్చల్ ఏఎంసీ, గ్రంథాలయ కమిటీల ప్రమాణానికి సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న వజ్రేశ్ యాదవ్

మేడ్చల్ టౌన్, నవంబరు (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మార్కెట్ కమిటీ, జిల్లా గ్రంథాలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం విజయవంతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా మేడ్చల్ మార్కెట్ కమిటీని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ నిమ్మల గార్డెన్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు కొత్తగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్ బాబులు ప్రారంభిస్తారని తెలిపారు. మంత్రుల స్వాగతం కోసం పార్టీ తరఫున ప్రత్యే చర్యలు తీసుకోవాలని స్థానిక నేతలను కోరారు. సమావేశానికి జిల్లాలోని కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో పాటు ప్రజాప్రతినిధులు నాయకులు హాజరు కానున్నారని తెలిపారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి



చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న ఈటల

మహేశ్వరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ ప్రజలకు రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్తున్న సందర్భంగా తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని చైర్‌పర్సన్ హేమలత రాజును సన్మానించారు. హేమలత మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి వెనకపడిందని రాజకీయాలకు అతీతంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజు, విలాస్ నాయకులు సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన భోజనం!

(5వ పేజీ తరువాయి)

రాళ్లు దర్శనమిచ్చాయి. ప్రహరీ లేకపోవడంతో పాఠశాలలోకి కొందరు వాటర్ ట్యాంక్ వద్ద కూర్చుని మద్యం సేవిస్తున్నారు. తాగిన తర్వాత బాటిళ్లను పగులగొట్టి వాటర్ ట్యాంక్‌లో పడవేస్తున్నారు. ఆ నీటినే విద్యార్థులు తాగుతున్నారు. అలాగే ఆరుబయట రెండు రేకుల మధ్య వంటకాలు వండుతున్నారు.

భోజనంలో కరువైన పోషకాలు

ధారూరు, మర్పల్లి మండలంలోని చాలావరకు పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషక ఆహారం అందడం లేదు. దీంతో వారు ఎదుగుదల లోపాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి కేటాయించిన బియ్యం కోటా సరిపోవటం లేదు. పెరిగిన ధరలతో కోడిగుడ్లు, కూరగాయల భారాన్ని నిర్వాహకులు తట్టుకోలేక పోతున్నారు. బిల్లుల కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని వాపోతున్నారు.

ముద్దన్నమే దిక్కు

బషీరాబాద్ మండలంలో రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. దీంతో అన్నం సరిగ్గా ఉడకక ముద్దగా ఉంటుంది. దానిని విద్యార్థులు తినలేక పారవేస్తున్నారు. మండలం మొత్తం ఇదే పరిస్థితి ఉందని ప్రధానోపాధ్యాయులు ఎంఈవోకు ఫిర్యాదు కూడా చేశారు. దామర్‌చెడ్ పాఠశాలను పరిశీలించగా 300 మంది విద్యార్థులు ఉండగా అక్కడ వంట గది లేదు. చెట్ల కిందనే వంట చేస్తున్నారు.



తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో కట్టెల పొయ్యిమీదే వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నీళ్ల చారుతోనే సరి..

పూడూరు, దోమ మండలంలో చాలా వరకు పాఠశాలల్లో నీళ్ల చారుతో ఉడికి ఉడకని భోజనం వడ్డిస్తున్నారు. ఏ రోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. మర్పల్లి మండలంలోని కొత్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించగా అక్కడ మధ్యాహ్న భోజనంలో కూరగాయలు, కిచిడి, అన్నం, పప్పు పెట్టాల్సి ఉండగా, కేవలం నీళ్లచారు, అన్నం, గుడ్డు అందించారు. దౌల్తాబాద్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 460 మంది విద్యార్థులకు 380 మంది భోజనం చేశారు. ఇక్కడా నీళ్ల చారు, అన్నం, అరటి పండు విద్యార్థులకు వడ్డించారు.

అపరిశుభ్ర పరిసరాల్లో...

బషీరాబాద్ మండలంలోని పాఠశాలల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంది. ఇక్కడ 15 ఏళ్ల క్రితం చేపట్టిన వంట గది నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. విద్యార్థులకు మెనూ ప్రకారమే వండిపెడుతున్నారు. బియ్యం సరఫరా బాగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఈ విషయమై సోమవారం మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్వోకు రీసైక్లింగ్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

వంట గది లేక ఇక్కట్లు..

కేశంపేట మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఇరుకైన వంట గది లో భోజనం వండుతున్నారు. నంది గామ, ఫరూఖ్‌నగర్ మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. చౌదరిగూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరుబయటే వంట చేస్తున్నారు. శంకర్‌పల్లి మండలం ఎర్వగూడ పాఠశాలలో సిలిండర్ లేక పోవడంతో కట్టెల పొయ్యిపైనే భోజనం వండారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు బడిలో గ్యాస్ సిలిండర్‌కు ఖర్చు ఎక్కువవుతుందని కట్టెల పొయ్యిమీదే భోజనం వండారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో 122 మంది విద్యార్థులున్నారు. కిచెన్ షెడ్డు లేక తరగతి గదిలోనే వంట చేస్తున్నారు. మంచాల మండల మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో 135 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలో 99 మంది విద్యార్థులు ఉన్నారు. జెడ్పీహైస్కూల్‌లో ప్రత్యేక కిచెన్ ఉండగా ప్రాథమిక పాఠశాలలో చిన్నపాటి గదిలో పొగనిండిన పరిస్థితుల్లో వంటావార్పు చేస్తున్నారు. మంచాల జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో కిచెన్‌లో సరిపడా స్థలం లేక కట్టెలు సైతం అందులోనే నిల్వ ఉంచుతున్నారు. వర్షం వస్తే పైకప్పు కురుస్తుంది. పూడూరు ప్రాథమిక పాఠశాలలో వంటగది లేక వరండాలో వంటలు చేస్తున్నారు. దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మొత్తం 50 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారు. ఇక్కడ వంట గది శిథిలావస్థకు చేరుకుంది. తాండూరు మండలం మల్కాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చెట్ల కింద వంట చేస్తున్నారు. దౌల్తాబాద్‌లో పురాతన షెడ్డులో భోజనం తయారు చేస్తున్నారు. కీసర జెడ్పీహెచ్ఎస్‌లో, శామీర్‌పేట, ఘట్‌కేసర్ ఉన్నత పాఠశాలలో కూడా ఆరుబయట వంటావార్పు చేస్తున్నారు. పెద్దేముల్ మండలంలో 59 పాఠశాలలు ఉండగా 21 పాఠశాలలో కిచెన్ షెడ్లు లేవు. ఈ మండలంలో తక్కువ విద్యార్థులు ఉన్నచోట, గిరిజన తండాలలో, ఇళ్లలో భోజనాన్ని వండి పాఠశాలకు తీసుకువస్తున్నారు. అడ్కిచర్ల పాఠశాలలో పాడుబడిన గదులలో మధ్యాహ్న భోజనాన్ని వండుతున్నారు. 4 కిచెన్ షెడ్లు మరమ్మత్తులు చేయాల్సి ఉంది.

బోరు వాటరే దిక్కు.

పూడూరు ప్రాథమిక పాఠశాలలో 142 మంది విద్యార్థులకు 112 మంది విద్యార్థులు భోజనానికి హాజరయ్యారు. చన్‌గోముల్ ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులకు 125 మంది మాత్రమే హాజరయ్యారు. విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ కాకుండా బోరు వాటర్‌నే సరఫరా చేసున్నారు. ట్యాంకులు, ట్యాప్‌ల వద్ద అపరిశుభ్రంగా ఉంది.

అమలుకాని మెనూ..

శంకర్‌పల్లి మండలంలోని ఏర్వగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం వడ్డించలేదు. సోమవారం టమాట రసం, కోడిగుడ్డును భోజనంలో వడ్డించాల్సి ఉండగా వంకాయ, టమాట కూరను పెట్టారు. కోడిగుడ్డు ఇవ్వలేదు. బియ్యంతోనే అన్నం వండారు. ఇక్కడ 20 మంది విద్యార్థులకు గాను 10మంది హాజరయ్యారు. మాడ్గుల మండలం అన్న బోయినపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులకు గాను 15 మంది మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు అన్నం, పప్పు పెట్టారు. గుడ్డు ఇవ్వలేదు. షాద్‌నగర్ పరిధిలోని పాఠశాలలో మెను ప్రకారం భోజనం అందటం లేదు. మర్పల్లి మండలంలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు మెనూ ప్రకారం భోజనం అందిస్తే తమకు ఏమీ మిగలడం లేదని, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

8 నెలలుగా అందని బిల్లులు

చేవెళ్ల మండలం ఊరెళ్ల జెడ్పీహెచ్ఎస్‌లో 8 నెలలుగా మధ్యాహ్న భోజన బిల్లులు అందటం లేవు. శంకర్‌పల్లి మండలం ఎర్వగూడ ప్రాథమికోన్నత, మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలల్లో రెండు మూడు నెలల నుంచి బిల్లులు రావడం లేదు. మంచాల జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో నాలుగు నెలలుగా, పూడూరు, దోమ మండలంలో నెలల తరబడి బిల్లులు రావడం లేదు. చన్‌గోముల్, పూడూరు పాఠశాలల్లో గత ఫిబ్రవరి నుంచి బిల్లులు చెల్లించక ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ధారూరు, మర్పల్లి మండలాల్లో గత ఆగస్టు నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కీసర, షామీర్‌పేటలో ఫిబ్రవరి నుంచి బిల్లులు పెండింగ్ ఉన్నాయి. బిల్లులు రాక అప్పులు చేయాల్సి వస్తున్నదని వంట నిర్వాహకులు వాపోతున్నారు.



వంట గది పైకప్పు ఇలా..



కొందుర్గు పాఠశాలలోని తాగునీటి ట్యాంకులో రాళ్లు, పగిలిన సీసా పెంకులు

నాలుగు నెలలుగా బిల్లులు రావడం లేదు

నాలుగు నెలలుగా బిల్లులు రావడం లేదు. దీంతో విద్యార్థులకు భోజనం వండేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. అప్పు చేసి మధ్యాహ్న భోజనం వండాల్సిన దుస్థితి నెలకొంది.

\- కిష్టమ్మ, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు

పోక్సో కేసులో నిందితులకు జైలు, జరిమానా

బాధితురాలికి నష్టపరిహారం

రంగారెడ్డి కోర్టులు/యాచారం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో ఓ బాలికను వేధించి అసభ్యంగా ప్రవర్తించి, లైంగికదాడికి పాల్పడిన నిందితుడు మహ్మద్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. దీంతో పాటు బాధితురాలికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంకే పద్మావతి తీర్పు చెప్పారు. పీపీ సునీత తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడు మహ్మద్ ఓ బాలికను ప్రేమ పేరుతో లైంగికదాడికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన బాలాపూర్ పోలీసులు సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్ష్యులను విచారించిన నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా, బాధితురాలికి పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

మరో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

మరో బాలికపై దాడికి యత్నించిన నిందితుడికి జైలు, జరిమానాతో పాటు పరిహారం చెల్లించాలని 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీశ్ తీర్పు చెప్పారు. పీపీ సరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో వరికప్పల మహేశ్ అనే యువకుడు ాలికను మభ్యపెట్టి లైంగిక దాడికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి హరీశ్ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25 వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

పరిగి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): లగచర్ల ఘటనలో గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ, బీఎంపీ జిల్లా అధ్యక్షుడు పి.గట్యానాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్‌ల ఆధ్వర్యంలో సోమవారం పరిగికి వచ్చిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ సభల పేరిట అనేక మార్లు రైతులను ఇబ్బందులకు గురి చేసి డ్రోన్‌ల ద్వారా సర్వే చేశారని తెలిపారు. లగచర్లలో కలెక్టర్‌పై స్వయంగా దాడి జరుగలేదని ప్రకటించినా రాజకీయ లబ్ధి కోసం గిరిజనులపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గట్యా, గోవింత్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, నాగేశ్వర్, సూర్యనాయక్, హరినాయక్, రాజన్న, రవీందర్, గణేశ్ ఉన్నారు.

ఏఎస్ఐ పోర్టల్‌పై అవగాహన అవసరం

డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అజిత్ కుమార్

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సంస్థల నిర్వాహకులు ఐటీ రిటర్న్, స్థిర ఆస్తులు, వర్కింగ్ క్యాపిటల్, రుణాలు, ఖర్చులు, ఇన్‌పుట్, ఉత్పత్తులకు సంబంధించిన చట్టాలు, పరిమితులపై అవగాహన అవసరమని ఎన్ఎస్ఎవో ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎస్.అజిత్ కుమార్ అన్నారు. కేంద్ర గణాంకాల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో రెడ్‌హిల్స్‌లోని కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో ఏఎస్ఐ పోర్టల్‌లో రిటర్న్ పద్ధతిపై శిక్షణ, గణాంకాల సేకరణ గురించి అవగాహన కల్పించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం స్థూల దేశీయ ఉత్పత్తికి పారిశ్రామిక రంగం సహకారాన్ని అంచనా వేయడానికి సహాయపడుందన్నారు. సమావేశంలో ఎన్ఎస్ఎవో, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ శివపార్వతిరెడ్డి, ఎఫ్‌టీసీసీఐ సీనియర్ డైరెక్టర్ టి.సుజాత ఎస్ఎస్ఓలు కె. గురుస్వామి, రమేశ్ మెండుతోపాటు డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజిత్ కుమార్



వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ప్రారంభమైన వేంకటేశ్వరుడి పవిత్రోత్సవాలు

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేద పండితులు, ఆలయ పూజారులు ఉత్సవ విగ్రహాలకు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణము, అంకురారోపణము, పత్రాది వాసము కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం స్వామికి పుష్పయాగం, పవిత్ర మాలధారణతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పలబట్ల బాల్‌రాజ్‌గుప్త, పరిగి వెంకటసాయిశ్వర్‌రెడ్డి, ఎల్. మోహన్‌రెడ్డి, టి. ప్రతాప్‌రెడ్డి, ఒగ్గు కిషోర్, ఆర్. కృష్ణయ్య, కానుగు రాంభూపాల్, సూరిశెట్టి నర్సింహగుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న మర్రి దీపిక

మేడ్చల్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో సమస్యలు పరిష్కరించడానికి సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని మేడ్చల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కార్యాలయంలో వాటర్‌వర్క్స్, పారిశుద్ధ్యం, ఎలక్ట్రీషియన్ పనులు చేపట్టే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మంచినీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించలన్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సుందర్ నాయక్, శంకర్, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెంచిన పెన్షన్ ఇవ్వాలి

- కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ. 6వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ సొమ్మును పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. పెన్షన్‌లు పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు కమీషన్లు వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, మల్లేష్, లక్ష్మీపతి, బాలయ్య శివ, రమేష్, చంద్రయ్య, బ్రహ్మయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దివ్యాంగులు



రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట..

రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట..

రంగారెడ్డి అర్బన్: దివ్యాంగులకు కొత్త పింఛన్ మంజూరు చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వెంకట్, గౌరవ అధ్యక్షుడు వరమ్మ, ప్రధాన కార్యదర్శి అడివయ్య, కోశాధికారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట దివ్యాంగులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు

మరోసారి కొలువుదీరనున్న పాలకవర్గం

- నేడు ప్రమాణస్వీకారం చేయనున్న మేడ్చల్ మార్కెట్ కమిటీ సభ్యులు
- హాజరు కానున్న మంత్రి తుమ్మల
- నిరాశలో పదవులు దక్కని నేతలు



అక్టోబరు 17న బాధ్యతలు చేపట్టిన చైర్మన్ నర్సింహులు, పక్కనే వజ్రేష్ యాదవ్ (ఫైల్)

మేడ్చల్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరాశ, నిస్పృహల మధ్య మేడ్చల్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నేడు(మంగళవారం) మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నది. గత అక్టోబరు 17వ తేదీన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం హడావుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తిరిగి మరోసారి ప్రమాణ స్వీకారం చేయడానికి పాలకవర్గం సిద్ధం కావడం కాంగ్రెస్‌వర్గాల్లో చర్చకు తెరలేపింది. పదవులు కేటాయించే విషయంలో స్థానిక కాంగ్రెస్ నేతల్లో చెలరేగిన చిచ్చు చల్లారక ముందే మరో కొత్త చిచ్చు మొదలయ్యిందని కాంగ్రెస్ పార్టీలోని ఓవర్గం అనడం గమనార్హం. పార్టీలో ఏకపక్ష నిర్ణయాలతో ఒకవర్గానికి చెందిన వారు వ్యవహరిస్తూ నామినేటెడ్ పదవులు దక్కించుకుంటున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీ పాలకవర్గంలో నాయకులకు అవకాశం కల్పించే విషయంలో ఒక వర్గానికి చెందిన నేతలకు తీరని అన్యాయం జరిగిందంటూ కొందరు నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అప్రమత్తమైన మరో వర్గానికి చెందిన బడానేతలు ఆగమేఘాల మీద మార్కెట్ కమిటీపాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. తిరిగి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో ప్రమాణ స్వీకారం చేయడానికి ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతల మధ్య ప్రస్తుతం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రొటోకాల్ ఉల్లంఘనలపై చర్యలు తప్పవు



మాట్లాడుతున్న హరివర్ధన్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, (ఆంధ్రజ్యోతి): మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసే బ్యానర్లు, హోర్డింగులు, ఫ్లెక్సీలలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి సోమవారం హెచ్చరికలు జారీ చేశారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడే వారిపై పార్టీ నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులందరికీ సరైన విలువ ఇవ్వాలన్నారు. జిల్లా పార్టీలో జిల్లా అధ్యక్షుడిది ముఖ్య భూమిక అని పార్టీలో అందరిని గౌరవించాలన్నారు. కొంత మంది నాయకులు వాళ్ల ఇష్టనుసారం, స్వలాభంతో కుటుంబాల పేరుతో సొంతగా కొన్ని బ్యానర్లు ఏర్పాటు చేసుకుని ప్రొటోకాల్‌ను పాటించడం లేదన్నారు. ఎంత పెద్ద నాయకుడైనా సరే చర్యలు తీసుకుంటామన్నారు. మీకు అభిమానాలుంటే మీ ఇంట్లో ఫొటోలు పెట్టుకోవాలని పార్టీ పేరుతో రోడ్లపై ఏర్పాటు చేసే బ్యానర్‌లలో మాత్రం ప్రొటోకాల్ పాటించాలన్నారు. దీనిని ఒక హెచ్చరికలా తీసుకుని పార్టీలో అందరినీ గౌరవించాలని ఆయన సూచించారు.

ఏర్పాట్లకు కొందరు దూరం

ప్రమాణస్వీకార కార్యక్రమంపై నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నేతలకు సమాచారం ఉన్నప్పటికీ కొందరు నేతలు దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున నిర్వహించడంతో పాటు మంత్రులతో మార్కెట్‌కమిటీ నూతనభవనాన్ని ప్రారంభిస్తున్నారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ చేపడుతున్నారు. ఆయనతో పాటు కొందరు నేతలు తప్ప పార్టీ సీనియర్లు, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఏర్పాట్లకు దూరంగా ఉండటం గమనార్హం.

బకాయి వేతనాలు చెల్లించాలి

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులకు మూడునెలలు బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నా చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉన్నికృష్ణ, రాములయ్యా తదితరులు పాల్గొన్నారు.

హరిత రిసార్ట్‌లో సినిమా సందడి

వికారాబాద్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి హరిత రిసార్ట్‌లో సినిమా సందడి నెలకొంది. సోమవారం తెల్లవారుజామున హోటల్ ముందు సినినటుడు అజయ్ కారులో కూర్చొని ఫోన్ మాట్లాడే సన్నివేశాలను చిత్రీకరించారు. బెల్లకొండ శ్రీనివాస్ హీరోగా నిర్మిస్తున్న కొత్త చిత్రంలో అజయ్ కీలక పాత్రలో నటిస్తున్నట్లుగా చిత్ర యూనిట్ తెలిపింది.

పరిగి సీఐగా శ్రీనివాస్‌రెడ్డి



సీఐ శ్రీనివాస్‌రెడ్డి

పరిగి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పరిగి పోలీస్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన శ్రీనివాస్‌కు డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొందిన విషయం తెలిసిందే. తాండూరు రూరల్ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై పరిగి సీఐగా వచ్చారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

యాలాల ఎస్ఐగా గిరి

యాలాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): యాలాల ఎస్ఐగా గిరి బాధ్యతలు చేపట్టారు. పెద్దేముల్ ఎస్ఐగా విధులు నిర్వహించి యాలాల ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఇక్కడ సోమవారం ఆయన పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన శంకర్ ఎస్పీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వెంకటేశ్

కులకచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):చౌడాపూర్ మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్‌చారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రభు మోమిన్‌పేట్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నియమితులయ్యారు.

రక్తదాన శిబిరం


వికారాబాద్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి సేవాసంస్థలు, యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం రక్తదానశిబిరం నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సద్గురు సాయిరాం హాస్పిటల్ సమీపంలో నిర్వహించగా 15మంది రక్తదానం చేశారు. వికారాబాద్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణగౌడ్, జిల్లా డిపైసి బసవేశ్వర్, బందయ్యా గౌడ్, సేవాదళ్ సభ్యులు సుధీర్ పటేల్, వేణుగోపాల్, శ్రీనాథ్ పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ చంద్రలేఖ, పిఆర్వో మొగులప్ప, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తం సేకరణకు సహకరించారు.

ఉచిత వైద్యశిబిరం

మేడ్చల్ టౌన్, నవంబరు (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని బీసీహాల్‌లో లయన్స్ క్లబ్ గ్రేటర్ బంజార, అపోలో ఫార్మసీ వారు కలిసి సోమవారం సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎ.స్వామి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గ్రేటర్ బంజారా అధ్యక్షుడు సంతోష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

దౌల్తాబాద్: దౌల్తాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలికల ప్రాథమిక పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, రఘువీర్, హెచ్ఎం సాయమ్మ, ఉపాధ్యాయులు సాయిలుగౌడ్, శానమ్మ, రేణుక, మొయినుద్దీన్, రమేశ్ పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం



కార్యక్రమంలో పాల్గొన్న వేముల సంజీవగౌడ్

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషిచేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సంజీవగౌడ్ తెలిపారు. ఘనాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ గ్రామాల్లో సోమవారం టీటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూరి, రాములుగౌడ్, యాదయ్య, సత్తయ్య, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బోనమ్మ జాతర

తాండూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పాత తాండూరులో కొలువైన బోనమ్మ జాతర ఉత్సవాలు గత రెండు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. మహిళలు నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



కులకచర్ల: పాంబండపై లక్షబిల్వార్చనలో భక్తులు

కొడంగల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కొడంగల్ పట్టణంలోని మహదేవుని శివాలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

తాండూరు: భవానీనగర్ కాలనీలోని రామలింగేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వస్తిక్, శివుడి ఆకారంలో అలంకరణ చేసి దీపాలను వెలిగించారు. భక్తులు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

శామీర్‌పేట: మండలంలో కార్తీక మాసం పూజలు పెద్దఎత్తున నిర్వహించారు. మండల కేంద్రం శామీర్‌పేట శ్రీ భవానిరామలింగేశ్వరస్వామి(శివాలయం)లో ఆలయ ప్రధానార్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు జరిపారు. భక్తుల గోత్రనామాలతో అర్చన నిర్వహించిన అనంతరం స్వామివారికి అభిషేకాలు చేశారు. సాయంత్రం భక్తులు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భజనమండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. అదేవిధంగా తూంకుంటలోని శ్రీగాయత్రి మహాక్షేత్రంలో ఉమామహేశ్వరస్వామికి ఆలయ వ్యవస్థాపకులు, వాక్‌బ్రహ్మ శిశ్యజనోద్ధారక డాక్టర్ ఎస్‌వీఎల్ఎన్‌మూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అలియాబాద్‌లో గల శివాలయంలో పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

వైభవంగా లక్షబిల్వార్చన

కులకచర్ల: బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పాంబండకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శివలింగం తయారు చేయించిన ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, అర్చకులు దశరథం, పాండు శర్మ, దామోదరచారి, అనంతమచారి తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: ఎదులాబాద్‌లోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శివలింగంకు లక్ష బిల్వపత్రాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ముచ్చర్లకు చెందిన రాజ్యలక్ష్మి, ఘట్‌కేసర్ సింగిల్‌విండో డైరెక్టర్ బాల్‌రాజ్‌యాదవ్, ఈశ్వరయ్యలు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్తలు కంట్లం గౌరిశంకర్, శివకుమార్, ఓంప్రకాష్, ఆలయ పూజారి శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.



శామీర్‌పేట: శ్రీభవానిరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలందుకున్న స్వామివారు



వికారాబాద్: బుగ్గ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పూజలు

బుగ్గ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

వికారాబాద్: పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయం ముందు ఉన్న శివలింగం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పార్టీ నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



ఘట్‌కేసర్ రూరల్: పాఠశాలలోని వంటగదిలో పప్పును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రెసిడెన్షియల్, వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎదులాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్ ఆర్ట్స్ పాఠశాల(మేడ్చల్) బాలురు పాఠశాల(ఉప్పల్), అంకుశాపూర్‌లోని బాలికల పాఠశాల (జగద్గిరిగుట్ట)లను అదనపు కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వంట గదిలోని వంటలను పరిశీలించారు. వారంలో చికెన్, మటన్ ఎన్నిసార్లు పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వినోద్ కుమార్, తహసీల్దార్ డీఎస్ రజిని, అర్ఐలు కావ్య, సాయిరామ్, వైస్ ప్రిన్సిపాల్స్ రాములు, ఎస్‌కే ఎం.బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో వెంకట్ అన్నారు. మండలంలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి: పరిగి, నస్కల్‌లోని ఉన్నత పాఠశాలలను ఎంపీడీవో ఎంఏ కరీం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గోపాల్, హెచ్ఎంలు అంజయ్య, కార్యదర్శి ఫారూక్‌హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో హరిలాల్ అన్నారు. బొంరాస్‌పేట్, తుంకిమెట్ల ప్రాథమికోన్నత పాఠశాలల్లో సోమవారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట సరుకులు, పాత్రలు, తాగునీరు, వసతి, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భద్రయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

బియ్యం సరిగాలేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు

బషీరాబాద్: ప్రభుత్వ పాఠశాలలకు రెండు రోజుల కిందట సరఫరా చేసిన బియ్యం సరిగా లేక, విద్యార్థులు తినడంలేదని ఉపాధ్యాయులు పలువురు సోమవారం బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ స్పందించి జిల్లా సివిల్ సప్లై అధికారులతో ఫోన్‌లో మట్లాడారు. పాఠశాలల వారిగా తాను స్వయంగా పరిశీలించి బియ్యంలో తేడా ఉంటే, వెనక్కి పంపించి నాణ్యమైన బియ్యం వెంటనే సరఫరా జరిగేలా చూస్తామన్నారు.



బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

'బొంకూరు'కు వెళ్లేదెలా?

(5వ పేజీ తరువాయి)

తాండూరు వెళ్లేందుకు దారి లేకుండా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అత్యవసరమైనా అంతే సంగతులు

అధిక వర్షాలు కురిస్తే కాగ్నానది పొంగి రాకపోకలు నిలిచిపోతాయని, అత్యవసర పరిస్థితులు ఎదురైనా అంతే సంగతులని వాపోతున్నారు. అయితే గతంలో ఈనదిపై వంతెన నిర్మాణానికి గ్రామస్తులు అప్పట్లో మంత్రిగా ఉన్న మహేందర్‌రెడ్డి, శాసన సభ్యులుగా ఉన్న రోహిత్‌రెడ్డికి విన్నవించారు. ఇందుకు మహేందర్‌రెడ్డి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు 80మీటర్ల దూరానికి రూ.కోటి నిధులు అవసరమైతాయని ప్రతిపాదనలను తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. అప్పటి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్ల 85లక్షల సీఆర్‌ఆర్ నిధులను మంజూరు చేసింది. అనంతరం 10 అక్టోబరు 2023లో నిర్మాణానికి శంకుస్థాపన కూడా పూర్తి చేశారు. అప్పటికే ఎన్నికల కోడ్ రావడం, ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో ఈ బ్రిడ్జి నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. దీంతో బొంకూరు-బిజ్వార్ గ్రామస్తుల సమస్య మొదటికి వచ్చింది. ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వర్షం వస్తే రాకపోకలు బంద్

బొంకూరు-బిజ్వార్ మధ్యన కాగ్నా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. కానీ నిర్మాణ పనులు చేపట్టలేదు. దీంతో ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకల సమస్య తీరలేదు. ఎప్పుడూ కాగ్నా నది ప్రవహిస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే ఈ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలి. -సాయిలు, బొంకూరు

త్వరగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

మా గ్రామం నుంచి అనుబంధ గ్రామమైన బొంకూరుకు వెళ్లాలంటే నదిలోంచి వెళ్లాల్సి వస్తోంది. వర్షాలు కురిసినప్పుడు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చొరవతో నిధులు మంజూరు చేయించాను. బొంకూరు చుట్టూ ఉన్న కాగ్నానదిపై బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

-ద్యావరి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్, బిజ్వార్

సంక్షిప్తంగా..

వివాహ వేడుకకు హాజరైన చీఫ్‌విప్

తాండూరు రూరల్: తాండూరు పట్టణ శివారులోని క్లాసిక్ గార్డెన్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్ సోదరుడి కుమార్తె గాయత్రి, వెంకటేశ్ వివాహం సోమవారం జరిగింది. ఇట్టి వివాహానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, నాయకులు పురుషోత్తం రావు, మాజీ సర్పంచులు విజయలక్ష్మి, శేఖర్, కుర్వ నాగార్జున, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

తాండూరులో సునితారెడ్డి జన్మదిన వేడుకలు

తాండూరు: వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ పట్నం సునితారెడ్డి జన్మదిన వేడుకలను తాండూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణంలో సోమవారం చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి నివాసంలో కేక్ కట్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు బీర్కడ్ రఘు, మాజీ కౌన్సిలర్‌లు గడ్డం ప్రమీల రవీందర్, అబ్దుల్ కవి, నాయకులు రవీందర్, బీదర్ రాజశేఖర్, ముస్తాఫా, శివనంద్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జనను జయప్రదం చేయాలి

దోమ: హైదరాబాద్‌లో డిసెంబరు 1న నిర్వహించనున్న మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సింహగర్జన వాల్‌పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, బాల్‌రాజ్, శ్రీనివాస్, శేఖర్, హనుమంతు, అంజిలయ్య, గంగపురి, నర్సింహులు, మహేందర్, నర్సిములు, నవీన్ పాల్గొన్నారు.

ఆవులకు గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు

కొడంగల్ రూరల్: కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్‌లో సోమవారం పశువులు, గేదెలలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స క్యాంపును కౌన్సిలర్ శంకర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీ డాక్టర్ నేవా మాట్లాడుతూ పశువులు, గేదెల్లో గర్భకోశ వ్యాధులు వచ్చినప్పుడు విధిగా రైతులు వాటికి చికిత్సలు చేయించాలని సూచించారు. చికిత్సల అనంతరం పాడి రైతులకు మినరల్ మిక్చర్, మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు పరమేష్, సిబ్బంది వెంకటయ్య, శేఖర్, సూర్యనారాయణ, విజయ్, గోపాలమిత్రలు రఘురామకృష్ణ, శివకుమార్, వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



విద్యార్థులతో హెచ్ఎం, అధికారులు

కొడంగల్ రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఈవోగా శ్రుతి, ఎంఈవోగా శివరాజ్, హెచ్ఎంగా ఇనుకుద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా అవంతిక, ఉపాధ్యాయులుగా అక్షయ, శిరీష, రాధిక, వైష్ణవిలు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో ఉషశ్రీ మేడం, హస్నాబాద్ కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహులు హాజరై విద్యార్థులను అభినందించారు. స్వయం పరిపాలనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇల్లూరి క్రాంతి కుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, పంచాయితీ కార్యదర్శి కొండన్న పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బాలిక అదృశ్యం

తాండూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉప్పు ప్యాకెట్ తీసుకురావడానికి కిరాణ షాపునకు వెళ్లిన తొమ్మిదేళ్ల బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన మండలంలోని కరన్‌కోట్‌లో వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాలిక కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరన్‌కోట్‌కు చెందిన బక్క లాలమ్మ మనవరాలు స్వాతి(9) స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. ఈనెల 22వ తేదీన సాయంత్రం 4గంటల సమయంలో ఉప్పు ప్యాకెట్ తీసుకువచ్చేందుకు సమీపంలోని కిరాణా షాపునకు వెళ్లింది. మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు. మనవరాలు స్వాతి తిరిగి రాలేదని లాలమ్మ గ్రామంలో వెతకసాగింది. బాలికను గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై ఎక్కించుకుని వెళ్లారని అదే గ్రామానికి చెందిన సామెల్ తెలిపాడు. దీంతో లాలమ్మ కరన్‌కోట్ పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. కిడ్నాప్ అంటూ పుకార్లు రావడంతో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. అదృశ్యమైన బాలిక నాలుగు నెలల కిందట ఇంటి నుంచి పెద్దేముల్‌లో ఉన్న తన చిన్నబిడ్డ వద్దకు వెళ్లిందని, అప్పుడు బాలికను తీసుకువచ్చినట్లు లాలమ్మ ఫిర్యాదులో తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంపై కరన్‌కోట్‌కు వెళ్లి విద్యార్థి అదృశ్యంపై విచారణ జరిపినట్లు ఎస్ఐ తెలిపారు. అయితే బాలిక అదృశ్యంపై పూర్తిస్థాయిలో విచారించి, త్వరలోనే కేసును ఛేదిస్తామని ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ స్థలంలో బోరు.. వాహనం సీజ్

మేడ్చల్ టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లో వివాదాస్పదంగా మారిన సర్వేనంబర్ 145లోని ప్రభుత్వ స్థలంలో ప్లాట్ల యజమానులు బోరువేసే ప్రయత్నం చేయగా సోమవారం రెవెన్యూ అధికారులు అడ్డుకుని ఆ వాహనాన్ని సీజ్‌చేశారు. మేడ్చల్-కిష్టాపూర్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సర్వేనంబర్ 145లోని వివాదాస్పద రెండెకరాల 18గుంటల స్థలంలోని కొంత భూభాగాన్ని కబ్జాచేసి పాట్లుగా మార్చటంతో పాటు సీసీరోడ్డు వేసే ప్రయత్నం చేసిన విషయం విదితమే. ఈమేరకు రెవెన్యూ అధికారులు సీసీరోడ్డును తొలగించి స్థలాన్ని విద్యుత్ శాఖకు కేటాయించారు. అయినప్పటికీ ప్లాట్ల యజమానులు తమస్థలంలో బోరువేసే ప్రయత్నం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ శైలజ తన సిబ్బందిని పంపి బోరు వేయడానికి వచ్చిన వాహనాన్ని సీజ్‌చేశారు. స్థలాన్ని వెంటనే వారు స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఒకవేళ విద్యుత్ శాఖ అధికారులు స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోతే స్థలాన్ని కాపాడటానికి చెత్త డంపింగ్‌యార్డు కోసం మేడ్చల్ మున్సిపల్ కార్యాలయానికి అప్పగిస్తామని తహసీల్దార్ శైలజ వెల్లడించారు.

గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో వెళ్తున్న ఓ ప్రయాణికుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ ఘటన పోచారం ఐటీకారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన గీతాకార్మికుడు డొంకెని పాండు(59) సోమవారం పని నిమిత్తం మేడిపల్లికి వెళ్లాడు. పనిముగించుకొని సాయంత్రం చెంగిచెర్ల కమాన్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కి భువనగిరికి టిక్కెట్ తీసుకున్నాడు. బస్సు పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ, భారత్ పెట్రోల్‌బంక్ వద్దకు రాగానే పాండుకు గుండెపోటు వచ్చింది. అపస్మారక స్థితిలో ఉన్న పాండును గమనించిన బస్సు కండక్టర్ వెంటనే 108కు సమాచారం అందించి అంబులెన్స్‌లో ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి పాండు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



వాటర్‌ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పరిగి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో రూ.16కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. పరిగి మునిసిపల్ పరిధిలోని తిరుమల రెసిడెన్సీలో సోమవారం అమృత్-2 కింద రూ.16కోట్లతో నిర్మించనున్న వాటర్‌ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్, ఏఎంసీ చైర్మన్ బి.పరుశరాంరెడ్డి, డీఈఈ రాకేష్ రెడ్డి, కమిషనర్ వెంకటయ్య, సిద్ధాంతి పార్థసారథి, కె.హన్మంత్‌ముదిరాజ్, టి.వెంకటేశ్,శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఇ.కృష్ణ పాల్గొన్నారు.

పరిగి: సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మిట్టకోడూరులో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏఎంసీ చైర్మన్ బి.పరుశరాంరెడ్డి, డీసీసీ సీసీ ప్రధానకార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇ.కృష్ణ, అక్బర్, రాంచంద్రయ్య పాల్గొన్నారు. అదేవిధంగా మిట్టకోడూరులో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విద్యారణ్యపురిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా సంబురాలు నిర్వహించారు.

సమగ్ర సర్వే డాటా ఎంట్రీ ప్రారంభం

కులకచర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుల గణన సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదును ఆయన పరిశీలించారు. మండంలంలో ఇంటింటి సర్వేలో 94 శాతం పూర్తయిందని తెలిపారు.

బషీరాబాద్: బషీరాబాద్ ఎంపీడీవో విజయ్‌కుమార్ సర్వే డాటా ఎంట్రీకి సంబంధించి సోమవారం కార్యాలయంలో పర్యవేక్షిస్తూ ఆపరేటర్లకు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో విలేఖర్లతో మట్లాడుతూ మండల వ్యాప్తంగా 13,187 కుటుంబాలు ఉండగా, 11,718 కుటుంబాల్లో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. వలసలతో ఇళ్ల వద్ద లేక మిగిలిపోయిన కుటుంబాలనూ గుర్తించి సమగ్ర సర్వే పూర్తికి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

కులగణనను వినియోగించుకోవాలి

కులకచర్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్.ఆంజనేయులు కోరారు. మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట నాయకులు బోయిని కృష్ణయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను మున్సిపల్ పరిధిలోని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కోరారు. సర్వే పూర్తికాని వారికి తమ కార్యాలయానికి చేరుకుని వివరాలు ఇచ్చే వీలు కల్పించామని తెలిపారు. లేదంటే 961897141 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

కాలుష్యాన్ని నియంత్రించాలి

తాండూరు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మల్కాపూర్ గ్రామ శివారులోని ఐసీఎల్(ఇండియా సిమెంట్స్) కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, వ్యవసాయాధికారి, తహసీల్దార్లు రైతుల కోసం క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ రగునాథ్ రెడ్డి, రైతులు నర్సింహులు, హన్మంతు, జగ్గప్ప, పాపయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.